కథల పోటీలో
రెండవ బహుమతి
రూ.2,000/–
పొందిన కథ

# మెట్లు

శ్రీరంగం



రాత్రి కమలకూ, రామానికి చిన్న దెబ్బలాట జరిగింది. అదే వాళ్ళ మొదటి దెబ్బలాట సంవత్సరం దాంపత్య జీవితంలో!


మనస్పర్థలు లేకుండా ఉన్న వాళ్ళు రాత్రి దెబ్బలాడుకుని ఎవరు మటుకు వాళ్ళు అన్నం తినకుండా— ఆకలితోనే పడుకున్నారు. కమల బెడ్ మీద పడుకుని— క్షణ క్షణం— రామం గురించి నిరీక్షించింది. అతను వొచ్చి 'సారీ' అని మనస్ఫూర్తిగా చెబితే చాలు క్షమించేసేదే. అతని గుండెల మీద వాలిపోయేదే.

కాని రామం సోఫా మీదనించి కదలలేదు.

ఇక వస్తాడు— ఇక వస్తాడు అని అనుకునే కమలకు అతని గుర్రే వినవచ్చింది కొంతసేపు తర్వాత.

అసలికే అలకతో ఉంది. దానికితోడు అతని గాఢనిద్ర, చిర్రుతో లేచి హాలులోకి వచ్చింది. తల సోఫా చేతిమీద ఉంచి టీపాయ్ మీద కాళ్ళతో— హాయిగా పడుకుని కనిపించేడు రామం.

జరిగిన దానికి అతనికి ఇసుమంతైనా పశ్చాత్తాపం లేదే అని అతని నిదురని చూసి సహించలేక వంటింట్లోకి వెళ్ళి లైటు వేసింది.



అక్కడ తమ మొదటి మారేజ్ డే గురించి తయారు చేసిన వంటకాలన్నీ వెక్కిరిస్తున్నట్టున్నాయి.

నాలుగు గంటలు శ్రమకోర్చి తను కష్టపడి తయారు చేసింది. అసలు తనకు వొంట సరిగ్గా రాదు. పప్పుపు లుసు తప్పితే మరేం చేయలేదు. తన పుట్టినింట్లో వంటమనిషే అన్నీ చూసుకునేవాడు.

కాని రాముతో కాపరానికి వచ్చేసాక తను మొదట్లో వొంట మనిషిని పెట్టమని మారం చేసింది. అతనే నీ లేత చేతుల్తో వొంటచేసి ఆ లేత చేతుల్తో వడ్డిస్తూంటే నాకు తినాలని వుంది కమలా అన్నాడు.

తను అతన్ని ప్రేమించింది. అతని అన్నిటినీ ప్రేమించింది. అందుకే అతని అభ్యర్ధనని త్రోసి పుచ్చలేకపోయింది.

అతని ఈ చిన్న ముచ్చటని వమ్ముచేసే మనసు లేక నాకు వంట రాదండి 'అంది సిగ్గుపడుతూ. పెళ్లయిన కొత్తరోజుల్లో 'నేను నేర్పిస్తాను' అంటూ నేర్పించాడు.

అతను నేర్పించడానికి మహా కష్టపడ్డాడు. మొదటినుంచి నేర్పించాడు. కొత్తలో ఒకసారి పొయ్యి అంటించబోయి వేలు కాల్చుకుంటే అతను బాధ పడుతూ 'నేను వొంటమనిషిని పెడ్తానులే' అన్నాడు.

తన వేలు కాలడం అతనికి అంత మనస్తాపం కల్గించిందంటే అది అతని గాఢప్రేమ గుర్తింపజేసింది. అదే గర్వకారణం అయిందికూడా.

మూడునెల్ల తర్ఫీదు తర్వాత వొక పులుసూ, కూరా పప్పు చేయడం చాతనయింది.

అంతకంటే తను ఎక్కువ నేర్చుకోలేదు. ఎందుకంటే అంతకంటే రామానికి ఎక్కువ తెలియదు కాబట్టి.

టిఫిన్ రోజూ అతను హోటలు నించే తెప్పించేవాడు. పులుసు,కూరా తిని విసిగిపోయినప్పుడు శుభ్రంగా హోటల్లో భోజనం చేసేవారు.

. రోజులు గడుస్తున్నకొద్దీతనకే విసుగనిపించింది. రోజూ అదే పులుసూ, కూరా వండాలంటే. తర్వాత సిగ్గనిపించింది.

రామం ఆఫీసుకెళ్లిం తర్వాత తను వీళ్ళింటికి వాళ్ళింటికి వెళ్ళి వంటల గురించి, అడిగి తెలుసుకొనేది. తర్వాత పుస్తకాలు తెప్పించి రోజూ మధ్యాహ్నం పూట సాధనచేసేది.

తన పెళ్ళిరోజు దాకా ఈ సాధన గుప్తంగా ఉంచాలని అనుకుంది. పెళ్ళిరోజు వివిధమైన వంటలతో అతన్ని ఆశ్చర్యంతో ముంచి ఎత్తేయాలనుకుంది.

కాని పెళ్లిరోజు ఇలా తగలడింది.

వొక్కొక్క పిండివంటనే తీసి కసిగా మోరిలో విసిరేసి పాత్రలన్నిటినీ ప్రక్కకు పడేసి మొఖాన్న అలముకున్న చెమటని తుడిచేసుకుని లైటు ఆర్పివేసి ప్రక్కగదిలోకి వచ్చి కుర్చిలో కూర్చుంది. టేబులు మీద అన్నీ ఐ.ఎ.ఎస్ పుస్తకాలు మరో ప్రక్క నోట్సు కాగితాలు.

జాలి అనిపించింది రామం మీద.

రాత్రి రోజూ రెండుదాకా చదివేవాడు. అన్నీ తన బలవంతంతోనే.


పెండ్లి అయిన వారం తిరక్కుండానే తను అంది రామం ఈ గుమస్తాగిరి జీతం మనం మామూలు ఖర్చులకే సరిపోదు. నేను ఎలా బ్రతకాలని ఉందో నీకు తెలుసుగా. మన గురించి వో పెద్ద బంగ్లా చేతినిండా నౌకర్లు, రెండు మూడు కార్లూ, ప్రముఖ వ్యక్తులతో పరిచయాలు పార్టీలూ ఇవన్నీ నాకు కావాలి రామం!

నీవు ఊహించిన జీవితాన్ని రామం యివ్వలేడు. అని నాన్న నన్ను చిన్నబుచ్చాడు. అందుకే నేను అన్నీ సాధించేదాకా నాన్న ముఖం చూడదలచలేదు. నేను సాధించిన రోజు గర్వంగా నాన్న ముందు తలెత్తుకుని నాన్నా చూసేవా నేను ఎన్నిక చేసింది జాతిరత్నం కాని గాజుపెంకు కాదు'' అని చెప్పగలిగేటట్లుండాలి. ఆరోజు గురించి మనం యిప్పటి నుండి పాటుపడాలి.

'మనం పెండ్లి చేసుకుంది మన గురించి కమలా. మీ నాన్న గురించి కాదు. మనకు ఆ హోదాలు వద్దు. ఆ జీవితం వద్దు. అన్నాడు.

'రామం నీ గురించి అవన్నీ వదిలేసేను. నాకు కావలసిన జీవితానికి నీవే తీసుకువెళ్తావని అది అసాధ్యం కమలా' అన్నాడు

'రామం నువ్వో బ్రిలియంట్ స్టూడెంటువి. నీ కెరియర్ అంతా ఫస్ట్‌తోనే నిండి వుంది. నువ్వు తలచుకోవాలే కాని నీకు అసాధ్యం అంటూ లేదు.



చిత్రం: గోలి నాగమాలిని
(బాగ్‌లింగంపల్లి)

నన్నేం చేయమంటావ్'


ఐ.ఎ.ఎస్.కి కట్టుకి అంది

ఐయేయస్ అంటే మాటలా. దానికి ఎంత కష్టపడాలి కమాలా. నాకొ ప్రక్క ఉద్యోగం వొక ప్రక్క రాత్రంతా చదువు. మధురమైన కాలం అలా చదువుతూ పాడు చేసుకోవాలా? కమల తల్లితండ్రులు అంటూ ఎవరూ లేరు నాకు అభిమానం అంటూ ఏంటో తెలియదు. జీవితం మోడుగా గడుస్తూంటే నీవు తారసపడ్డావు. నన్ను ప్రేమించావు. అభిమానించావు. అందర్నీ ఎదిరించి నన్ను పెళ్ళి చేసుకున్నావు. నేను ఎంతో పొంగిపోయాను ఎందుకు?

నీ వొళ్లో అనురాగాన్ని అప్యాయతను పొందాలని నీ సహజీవనంలో జీవితంలోని మాధుర్యాన్ని చవిచూడాలని అంతేకాని పెద్ద హోదాలకు ఎదగాలని కాదు. నేను గుమాస్తాను. గుమాస్తాగానే ఉండనీయ్. నాకు కావలసిందల్లా నన్ను ప్రేమించే నా మనిషి. చిరునవ్వుతో స్వాగతం పలికే నా ప్రేయసి. నేను టిఫిన్ చేయను. చేయను అని మారం చేస్తుంటే నన్ను లాలించి నేను మరీ మొండికెత్తినపుడు దండించి నాచేత తినిపించే అనురాగవతి.

నేను ఆఫీసు కెళుతుంటే నా పెదాలు తడిచేసి నేను కనుగమరుగయే దాకా గుమ్మంలోంచి వీడ్కోలు చెప్పే ప్రియబాంధవి. సాయంత్రం ఎప్పుడవుతుందా నేను ఎప్పుడు యింటికి వెళతానా అని నాలో ఆరాటాన్ని కలిగించే భార్య. నాకొక యిల్లుంది. నన్నా కనిపెట్టుకునే వాళ్ళున్నారు. నేనూ ఇంటికి వెళ్ళాలి అని స్పందింపచేసే నా మనిషి. ఆమెలో నేను తల్లినీ తండ్రినీ అన్నల్నీ తమ్ముళ్నీ నాకు లేని అందర్నీ చూసుకోవాలి కమలా. నేను ఆఫీసునుంచి యింటికి ఇంకా రాలేదు. ఇంకా రాలేదు అని వొక కన్ను వాచీమీద మరో కన్ను రోడ్డుమీద ఉంచి నిరీక్షించే తల్లీ ప్రియురాలులా ఉండాలి కమలా నీవు. ఇద్దరం వొక కంచంలో భోజనం చేసి అలసిపోయిన ఈ శరీరాన్ని జోగాడుతూ పలకరించిపోయే జీవితాన్ని నేను ఊహించుకున్నాను.

అంతేకాని ఆఫీసు దాని తర్వాత చదువూ వీటితో నా జీవితాన్ని మోడులాగే ఉంచనీయదలచుకోలేదు అన్నాడు.





## కారణం

"ఇది వరకు సిగరెట్లు తాగేవాడివి. వున్నట్టుండి మానేసి తాగుడు మొదలెట్టావెందుకు?" అడిగాడు రాజారావు.

"నువ్వు చూళ్ళేదా! సిగరెట్ పాకెట్ పై 'ఆరోగ్యానికి హానికరం' అని వుంటుంది. అందుకే అలాంటి రిస్క్ తీసుకోదల్చలేదు" అన్నాడు ఆనందరావు.

—జి.శివరామప్రసాద్
(గుంటూరు)

అతను సరే అన్నాడు

అప్పటినుంచి రోజూ ఆఫీసు తర్వాత నైట్ కాలేజీ. ఏ పదకొండింటికో యింటికి వచ్చేవాడు.

అతను రాగానే తను హోదా గురించి హైసొసైటీ గురించి మాట్లాడేది. అతను అన్నం తింటూ వినేవాడు.

అన్నం తిన్న తర్వాత పుస్తకాలు ముందర వేసుకుని చదువుకునేవాడు రెండుదాకా

తను ఈ వొక్కరోజు నైట్ కాలేజికి వెళ్ళొద్దంది. ఆఫీసు కాగానే ఇంటికి రమ్మంది. వేళ్ళేటప్పుడు మరీమరీ చెప్పింది. రామం మన పెళ్ళయిన రోజంటూ.

అయినా రాత్రి పదింటికి వచ్చి మరచిపోయాను అని అతిసామాన్యంగా అన్నాడు తను సంజాయిషి అడిగితే.

కోపం తోనీకు ప్రేమ లేదు నా మాటకు లక్ష్యం లేదు అంది.

అతను సర్వసాధారణంగా 'నీ గురించే యిదంతాను అన్నాడు! అవును నా గురించే మన గురించి కాదు అంటూ అరించింది.

తనుపెళ్ళిరోజు చిన్న కోరిక కోరింది దాన్ని కూడా అతను మన్నించలేదు.

అయినా క్షమించగలిగింది రేపటి అంతస్తు గురించి పాటుపడే అతన్ని.

* * *

కాలం గడచిపోయింది. అయిదేళ్ళు దొర్లిపోయాయి

రామం ఇప్పుడయ్యేయస్ ఆఫీసర్

అతనికి పెద్ద బంగ్లా. ఇంటినిండా నౌకర్లూ. ముఖ్య వ్యక్తుల ఫోన్స్‌కాల్స్.

అతని పెద్ద యిల్లు యిప్పుడు వివిపిలతో కిటకిటలాడుతూంటుంది. అతని మావ అందరికీ నా అల్లుడు అంటూ గర్వంతో పరిచయం చేసేవాడు రామాన్ని.

రామం యింట్లో వొక్క క్షణం ఉండేవాడు కాదు. అతనికి ఆఫీసు. మీటింగ్లూ పార్టీలూ

ఇంటకి వచ్చేటప్పటికి రాత్రి రెండు అయింది

కమలతో రెండు క్షణాలు గడపాలంటే తీరుబడేలేదు

అతనిని ఆమె కొంచెం కులాసాగా అరగంట మాట్లాడదాం అంటే ఏదో ఫోన్‌కాల్ లేక పోతే ఏదో మీటింగ్ లేకపోతే ఏ వివిపియో అతనితో ఉండడం.

మొదట తన భర్త — యింత ఉఛ్ఛదశకు రావడం కమలకు గర్వకారణంగా ఉండేది. కాని రానురాను విసుగు వొచ్చింది.

"ఏమండి" అంటూ దగ్గర చేరబోతే చాలు —'కమలా అర్జంటు మీటింగు ఉంది' అంటూ దాటుకునేవాడు.

ఆరో సంవత్సరం పెళ్లిరోజు. ఆ రోజు ప్రొద్దున్నే రామానికి వార్నింగ్ యిచ్చింది. 'ఈ రోజు సాయంత్రం కులాసాగా గడుపుదాం' అంటూ.

"ఎవరెవరిని యిన్వయిటు చేయమంటావు' సాయంత్రం మన మారేజి డేకి"? అన్నాడు.

'ఎవ్వరూ వొద్దు మీరు నేను' అంది.

ఆశ్చర్యంగా చూసాడు రామం.

"ఏంటి అంత ఆశ్చర్యపోతున్నారు. నేను ఎవ్వరినీ వొద్దన్నాననా? ఇవ్వాళ ఎవ్వరూ వొద్దండీ. ఈ అయిదేళ్ళ నుండి క్షణం తీరుబడి లేకుండా మీ సమయం అంతా అందరికీ యిచ్చేరు. ఈ వొక్క రోజూ నాకు యివ్వరూ పార్టీలు మీటింగులూ చర్చలూ వీటితో నేను విసిగి పోయానండీ, ఈ రోజు మీ ఏకాంతం కావాలి. ప్లీస్ నా ఈ కోరిక మన్నించరూ"

రామం వింతగా చూసాడు.

"నలుగురికి తెలియకుండా మేరేజ్ డే ఏం బాగుంటు బాగుంటుంది?"

కమలకు చిరా కనిపించింది.

దానిని కనిపించనీయకుండా ' రామం నువ్వు నన్ను వొక రోజు అడిగా వు జ్ఞాపకం ఉందా. ప్రొద్దున్న లేవగానే నీ ప్రేయసిగా తల్లిగా తండ్రిగా బాంధవిగా భార్యగా నీకు అన్నీ చేయాలని. ఈ రోజు నీకు సేవలు అలా చేయాలని ఉంది.

"ఆఖరికి వంట కూడా చేసి ఈ చేతులతో తినిపించాలని ఉంది".

"ఇంత మంది నౌకర్లు ఉంచుకొని — నీ కేం ఖర్మ కమలా వొంట చేయడం వడ్డించడం"

"ఆ చిన్న చిన్న పనులలోనే ఆనందం ఉందండి. నా భర్తకు నేను చేస్తున్నాను — అనేదాన్లో ఉంది తృప్తి.

"నువ్వు చెప్పే మాటలు అర్థం కావటంలేదు కమలా. జీవితంలో భర్త అన్న తర్వాత పెద్దపెద్దవి సాధించా లి అవి గుర్తించుకో. అంతే కాని తలకు నూనె రాయించుకోవడం — నీ చేత అన్నం ముద్దలు పెట్టించుకోవడం — అది ఆఫీసర్ రాము చేయక్కరలేదు. ఏ గుమస్తా అయినా చెయెచ్చు. ఆఫీసరుకి ఆఫీసరు హోదాకి తగినట్టివే చెప్పు" అంటూ టైము చూసుకున్నాడు.

"వో అప్పుడే తొమ్మిదయిందా, అరెరే. అర్జంటుగా వొక ముఖ్యమైన మీటింగ్ ఎటెండ్ చేయాలి. ఢిల్లీనుంచి బ్రాంచి మేనేజర్లు వస్తున్నారు. మీటింగులో వాళ్ళందర్నీ మన మారేజ్ డే పార్టీకి రమ్మంటాను. అంతమంది పెద్ద పెద్దవాళ్ళ మధ్య మన మారేజ్‌డే బ్రహ్మాండంగా ఉంటుం దిలే. ఘనంగా చెప్పకుంటారు.

"బిరెడీ" అంటూ బుగ్గమీద చేతితో తట్టి వెళ్ళబోయాడు.


"రామం నా మాట మన్నించవా, ఈ రోజు ఎవ్వరూ వొద్దునువ్వూ నేనూ,"

"డోంట్ బీ సిల్లీ వాళ్ళను మన యింటికి ఆహ్వానించేందుకు యింతకంటే మంచి ఛాన్సు వస్తుందా?" అంటూ వెళ్ళిపోయాడు రాము.

ప్రతి సిట్యువేషన్ మరో మెట్టుఎక్కేందుకే కాష్ చేసుకునే భర్తను చూస్తుంటే 'నువ్వు యింక ఈ మెట్లెక్కకు రామం, ఎక్కినవి కూడా దిగిపో' అందాం అనుకుంది.

కాని తనకు బాగా తెలుసు 'నీ గురించే కమలా నేను యిన్ని మెట్లెక్కింది, ఇంకా కొన్ని మెట్లే వాటిని కూడా ఎక్కనీయ్' అంటాడని.

*



ముగ్గు: డి. విజయదుర్గ (హైదరాబాద్)